శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**నాయిబ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించడం అభినందనీయం**

**- చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వేమిరెడ్డి**



**నెల్లూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త –వైద్యం** రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నాయి బ్రాహ్మణులను గుర్తించి వారికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించడం హర్షణీయమని వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నర్తకి సెంటర్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డి పాలాభిషేకం చేసి కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వం నిర్వాకంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సంఘం నాయకులు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## అసత్యపచారాలు చేయడం సరైన విధానం కాదు



**కొడవలూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :** మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పై స్థానికంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నట్లు చింత చలపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు కక్షపూతంగా తమపై నిందలు వేస్తూ వీధిన పడేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఎక్కడ అధికార పార్టీలోకి చేరిక జరుగుతుందోనని ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న తమ భార్యను తొలగించలని ఆలోచనతో కొంతమంది విలేకరుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన ఆరోపించారు. అదేవిధంగా తాను కూలీలతో అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ప్రచారం చేయడం,మండల అధికారులకు తెలియపరచడం, అలాంటి ఆరోపణ ఉన్నట్లయితే అధికారులు పూర్తి విచారణ చేసినట్లయితే సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి..

**ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 14 న కోవూరులోని వైకేఆర్‌కె గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళ**

**ఫార్మా, మార్కెటింగ్ మెకానికల్ రంగాల్లో 800 మందికి ఉద్యోగ అవకాశాలు**

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**నెల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త** ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 14 న కోవూరులోని వైకేఆర్‌కె గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న జాబ్ మేళాను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఈ జాబ్ మేళాలో ఫార్మా, మార్కెటింగ్ మెకానికల్ రంగాలకు చెందిన13 కంపెనీలు పాల్గొంటాయని ఆమె ఒక ప్రకటనలో తెలియ చేశారు. దాదాపు 800 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని 10వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, బీటెక్, ఫార్మసీ చదివిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. ఇంటర్వ్యూలో పాల్గొనదలచిన వారు వారియొక్క విద్యార్హతల పత్రాలతో కూడిన రెజ్యూమ్ తీసుకొని రావాలన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ యువకులు తమ విద్యార్హత తదితర వివరాలను ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు చెందిన వెబ్ సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## నెల్లూరు జీజీహెచ్‌లో పారిశుధ్యంపై హెల్త్ అధికారి కనకాద్రి పరిశీలన



**నెల్లూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాల పారిశుధ్య పరిస్థితులపై నగర పాలక సంస్థ హెల్త్ అధికారి కనకాద్రి మంగళవారం, జీజీహెచ్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో కుక్కలు, పందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. హాస్పిటల్ కమిటీ చైర్మన్ మడపర్తి శ్రీనివాసులతో పాటు ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ కే.మాధవి, హెచ్ఓడీ కళారాణి తదితరులతో మెరుగైన పారిశుధ్యంపై చర్చించారు. అనంతరం హాస్పిటల్ పరిసరాలను ఆయన స్వయంగా పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు విజయ్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## సంగం బస్టాండ్ సెంటర్‌లో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**సంగం ఆగష్టు 12 ప్రభాతవార్త** సంగం బస్టాండ్ సెంటర్‌లో ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటుకు ఆర్టీసి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి స్దల పరిశీలన చేశారు. స్దలంకి సంబందించి ఆర్టీసి అధికారులు, స్దానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో చర్చించి త్వరలో సంగంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపడతామని ఆయన తెలిపారు. ఆగష్టు 15 నుండి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలకు స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు పథకం ప్రారంభిస్తారని తెలిపారు. మహిళలను ప్రభుత్వంలో బాగస్వాములను చేయాలని వారు స్వశక్తితో ముందుకు రావాలని ఈ పథకం ఇవ్వడం జరిగింది. మహిళలు ముందుకొస్తే సమాజం ఎంతో అభివృద్ది చెందుతుందని అన్నారు. ఆర్టీసి వ్యవస్దకు నష్టం రాకుండా సిఎం చంద్రబాబునాయుడు త్వరలో 13 వందల ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొని వస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పొల్యూషన్ రహిత రవాణా వ్యవస్ద, సురక్షితమైన రవాణా వ్యవస్దను తీసుకోని రావడం కోసం ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొని వస్తున్నారని తెలిపారు. ఐదు రకాల సర్వీసులలో 11 వేల బస్సులు ఉంటే 8460 బస్సులలో మహిళలకు ఫ్రీగా ఇస్తున్నామిన తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగం పిఏసిఎస్ చైర్మన్ గుండ్ల పల్లి శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్ చౌదరి పలువురు అధికారులున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఆగస్టు 12, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 18910 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో40.787 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 300, ఎన్ఎఫ్‌సికి 340, పెన్నా డెల్టాకు1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 94.357 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# లేఅవుట్ల క్రమబద్ధీకరణ స్కీం (ఎల్ఆర్ఎస్) ఒక గొప్ప అవకాశం

**- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి**

**- అనధికార లేఅవుట్లు వుంటే చట్టప్రకారం చర్యలు**

**- జాయింట్ కలెక్టర్, నుడా వైఎస్ చైర్మన్ కార్తీక్**



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 12, ప్రభాతవార్త** అనధికార లేఅవుట్లను, ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి లేఅవుట్ల క్రమబద్ధీకరణ స్కీం (ఎల్ఆర్ఎస్) ఒక గొప్ప అవకాశమని నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ (నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై తహశీల్దార్లు, ఎంపిడివోలు, సర్వేయర్లతో జాయింట్ కలెక్టర్, నుడా వైఎస్‌చైర్మన్ కార్తీక్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో నుడా చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తేది 30.06.2025కి ముందుగా ఉన్న అనధికార లేఅవుట్లు, ప్లాట్లను చట్టబద్ధం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప అపరాధ రుసుంతో ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా ఒక మంచి అవకాశం కల్పించిందన్నారు. అనధికార లేఅవుట్ యజమానులు, ప్లాట్లు ఓనర్లు తేది 26.07.2025 నుండి 45రోజుల లోపు పూర్తి రుసుం చెల్లిస్తే అపరాధ రుసుంలో పదిశాతం రాయితీ, 45రోజుల తరువాత 90రోజుల లోపు పూర్తి రుసుం చెల్లిస్తే 5శాతం రాయితీ ఇవ్వనున్నట్లు చెప్పారు. త్వరలో అన్ని మండలాల్లో కూడా పర్యటించి ఈ స్కీంపై అవగాహన కల్పిస్తామన్నారు. దరఖాస్తుదారులు జులై 26 నుంచి అక్టోబర్ 24 లోగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలుంటే నెల్లూరులోని నుడా కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. జాయింట్ కలెక్టర్, నుడా వైస్ చైర్మన్ కె కార్తీక్ మాట్లాడుతూ లేఅవుట్ల క్రమబద్ధీకరణ స్కీంపై మండలస్థాయిలో తహశీల్దార్లు, ఎంపిడివోలు ప్రత్యేక దృష్టిసారించాలని, క్షేత్రస్థాయిలో అనధికార లేఅవుట్ యజమానులకు అవగాహన కల్పించి ఎక్కువమంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ స్కీం గడువుదాటిన తరువాత అనధికార లేఅవుట్లు వుంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, ఆ లేఅవుట్లకు విద్యుత్, రోడ్లు, డ్రైన్లు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఎటువంటి అనుమతులు రావని, ప్లాట్లు రిజిస్ట్రేషన్లు కూడా కావని చెప్పారు. ఎంతోకాలం పరిష్కారం పొందని ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి ఇది ఒక సువర్ణ అవకాశమని, అనధికార లేఅవుట్లు, ప్లాట్లు యజమానులందరూ ప్రభుత్వం కల్పించిన ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో నుడా ప్లానింగ్ ఆఫీసర్ హిమబిందు, సెక్రటరీ అల్లంపాటి పెంచలరెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాలో 61 మందికి జాతీయ హస్తకళ అభివృద్ధి పథకం ప్రయోజనం

**- ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర జౌళి శాఖ సమాధానం**



**నెల్లూరు రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా చేతివృత్తుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జాతీయ హస్తకళ అభివృద్ధి పథకం కింద నెల్లూరు జిల్లాలో గత మూడు సంవత్సరాల్లో 61 మంది కళాకారులు, చేతివృత్తులవారు ప్రయోజనం పొందారు. ఈ విషయాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. చేతివృత్తుల సమగ్ర అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు పథకం లక్ష్యమన్నారు. మార్కెటింగ్ ఈవెంట్లు, మౌలిక సదుపాయాలు, సాంకేతిక మద్దతు అని తెలిపారు. గురుశిష్య, హస్తశిల్ప్ ప్రశిక్షణ్ సమగ్ర నైపుణ్య అభివృద్ధి, డిజైన్ టెక్నాలజీ అభివృద్ధి వర్క్‌షాప్ ప్రధాన కార్యక్రమాలని అన్నారు. పేద పరిస్థితుల్లో ఉన్న అవార్డు గ్రహీత కళాకారులకు ఆర్థిక సహాయంగా నెలకు 8,000 రూపాయిలు చొప్పున మద్దతు ఇస్తామన్నారు. 2022 - 23 నుండి 2024 - 25 వరకు నెల్లూరు జిల్లా 61 మంది చేతివృత్తులవారికి ప్రయోజనం శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సహాయం అందజేస్తామని పేర్కొన్నారు. కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రణాళికలు మరింత మంది కళాకారులకు చేరువయ్యేందుకు దేశవ్యాప్తంగా చౌపల్‌లు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు నిర్వహణ అభివృద్ధి కమిషనర్ కార్యాలయం పర్యవేక్షణలో నిర్వహణ జరుగుతుందన్నారు. ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ మరింత మంది చేతివృత్తులవారు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కేంద్రం తగిన చర్యలు తీసుకోవాలి అని లోక్‌సభలో వేమిరెడ్డి ప్రస్తావించారు.

# జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేశారు

**- నాయిబ్రాహ్మణులు మన జీవితాల్లో మంచి చెడుల్లో భాగస్వాములుగా ఉంటారు**

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు అజెండాగా చంద్రబాబు పని చేస్తున్నారు**

**- నాయి బ్రాహ్మణులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది**

**- షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు**



**నెల్లూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త–వైద్యం** జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసి వెళ్లిపోయారని ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. నెల్లూరు నగరంలోని నర్తకి సెంటర్లో నాయి బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తదనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులు ఆర్థికంగా అస్థిరపడాలన్న ఆలోచనతో ఆలయాల్లో పని చేస్తున్న నాయి బ్రాహ్మణుల గౌరవ వేతనాన్ని 20 నుంచి 25వేలకు పెంచారని అన్నారు. 40వేల సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామన్న ఎన్నికల హామీని చంద్రబాబునాయుడు నెరవేర్చాలని కొనియాడారు. నాయి బ్రాహ్మణులు మన జీవితంలో మంచి చెడుల్లో భాగస్వాములుగా ఉంటారని అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు హయాం నుంచి తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణులకు అండగా ఉందని ఇదే కాకుండా రాబోయే రోజుల్లో వీరికి మరింత అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు ఎజెండాగా చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వటం గొప్ప విషయమని కొనియాడారు. నాయి బ్రాహ్మణులను గుర్తించిన ఏకైక పార్టీ టిడిపి అని ఈ సామాజిక వర్గానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. మాజీ జడ్పీ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, బీసీ సెల్‌జిల్లా అధ్యక్షులు కప్పిరి శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పరిపాలనకు సంఘీభావ ర్యాలీ

**- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**





**నెల్లూరు రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు గ్రామంలో శక్తివంతమైన ప్రదర్శన – రూరల్ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే కోటంరెడ్డి బ్రదర్స్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి భారీ ర్యాలీలో ట్రాక్టర్ తోలి ప్రదర్శనకు అట్రాక్షన్‌గా నిలిచారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు పతాక స్థాయిలో కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు చేపట్టిన మంచి పరిపాలనకు సంఘీభావంగా, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో సౌత్ మోపూరు గ్రామంలో వందది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నా, నేడు చంద్రబాబు గాడి మీద పెట్టారని అన్నారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని అభివర్ణించారు. పోలవరాన్ని పూర్తి చేయడం, అమరావతిని వేగంగా అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్ర దశాదిశలు మార్చుతున్నారని ప్రశంసించారు. ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, సిఎంకు అందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజల ఎల్లప్పుడూ కోటంరెడ్డి బ్రదర్స్ నెల్లూరు రూరల్ అభివృద్ధి పనుల్లో మాత్రమే కాకుండా, ప్రజా సమస్యలు, రెవెన్యూ సమస్యల పరిష్కారంలోనూ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, ఆయన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నిరంతరం ప్రజలతో ఉంటూ, తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల నుండి పట్టణాల దాకా, ప్రతి సమస్యపై చురుకైన స్పందన ప్రజా మద్దతును గెలుచుకుంటున్నారు.

## ఎమ్మెల్యే అభివృద్ధి సేవలు మరువలేనివి - గౌడ సంఘం



**విడవలూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సాయిబాబా కళ్యాణమండపం లో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు గౌడ సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి మా గౌడ సంఘం ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటుందని చంద్రబాబు నాయుడుకి ఎప్పుడు గౌడ సంఘం జాతి రుణపడి ఉంటామని. కోవూరులో 30 సహకార సంఘాలు ఉన్నాయని అలాగే నారా చంద్రబాబు నాయుడు గౌడ్స్ కి పెద్ద పేట వేశారని తెలుగుదేశం పార్టీ హయాంలోనే జీవో నెంబర్ 11 తీసుకొచ్చాడని, అలాగే గౌడ్స్ కళ్ళు గీస్తూ చెట్లపై నుంచి కింద పడిపోతే తెలుగుదేశం ప్రభుత్వం 10 లక్షల రూపాయలు అందిస్తుంది. గత ప్రభుత్వం గౌడ స్ ని పట్టించుకోలేదని. ఈ ప్రభుత్వంలో గౌడ స్ కి 346 షాపులకు 50 శాతం లైసెన్సు ఇప్పించారు. మారుపోయిన జనార్ధన్ గౌడ, బండ్ల మల్లికార్జున్, మడపత్రి రవీంద్ర, తాత బాలకృష్ణ, ఏ నేటి ప్రసాద్, మోర్ల శివప్రసాద్, తాతా రమేష్, వేపూరు సుధీర్, కుమారి రవి, టిడిపి మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, అచ్యుత్ రెడ్డి, డిసి చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, మండల అధ్యక్షులు హరి రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సత్య వోలు సత్యం రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు చలంచర్ల కామేశ్వరమ్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాధస్వామికి రుద్రాబిషేకం



**మనుబోలు ఆగష్టు 12 ప్రభాతవార్త :** మనుబోలు చెర్లోపల్లి రైల్వేగేట్ సమీపాన కొలువైవున్న శ్రీ విశ్వనాథ స్వామి వారికి శ్రావణ మాసం మూడవ సోమవారం సందర్బంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి యొక్క హోమం రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది. అర్చకులు శ్రీనివాసులు విశ్వనాధస్వామి వారికి ప్రత్యేక్క పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమానికి ఉభయ కర్తలుగా శేఖర్మంత్రి,మణితేజారెడ్డి, నవ్యభైరెడ్డి, నిత్యారెడ్డి, తనవ్‌రెడ్డి వ్యవహరించారు. భక్తులందరికి తీర్ధప్రసాదాలు అందజేశారు.

## పోలేరమ్మ తల్లి సన్నిధిలో సామూహిక కుంకుమార్చన





**సంగం ఆగష్టు 12 ప్రభాతవార్త :** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని పోలేరమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత వేడుకగా నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొ నిపూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానర్చకులు అర్చకులు వెంకట రమణా చార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కుంకు పూజ అనంతరం అమ్మవారి పల్లకీసేవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. పోలేరమ్మను శృతిస్తు మహిళలు పల్లకీసేవ నిర్వహిఒచారు. ఈ సందర్బంగా అర్చకులు మాట్లాడుతు శ్రావణమాసంలో పోలేరమ్మ తల్లికి కుంకుమార్చన చేయడం వల్ల సకల శుభాలు కలుగుతాయన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారని తెలిపారు. ఈకార్యక్రమాలను బండా హరికిషోర్‌రెడ్డి, జగన్నాథం వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

## జాతీయ నులిపురుగుల నివారణ పై అవగాహన సదస్సు



**నెల్లూరు సిటీ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** నెల్లూరు కార్పొరేషన్ మెప్మా ఆధ్వర్యంలో గౌరవ మెప్మా మిషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు పెద్దలు శరీర పరిశుభ్రత ఎలా పాటించాలి బాత్రుమ్ కు వెళ్ళివచ్చిన తరువాత గాని మట్టిలో ఆటలు ఆడిన తరువాత భోజనము చేసే ముందు చేతులు ఎలా శుభ్రపరచుకోవాలి వాటి పై అవగాహన కలిపించడం జరిగినది. పిల్లలు తినే ఆహార వస్తువులపై ప్రత్యేక శ్రద్ధ పాటించాలి. నులి పురుగుల నివారణకు 6నెలలకు ఒక్కసారి పిల్లలకు టానిక్ రూపంలో పెద్దలకు టాబ్లెట్ రూపంలో ప్రభుత్వము ఉచితముగా అందిస్తున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, టిఈ హెల్త్ న్యూట్రిషన్ కాంతయ్య, ఐబి అంకయ్య సిఎంఎంలు జారిన, కవిత అన్ని ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు, ఆర్‌పిలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

## వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు



**అనుమసముద్రంపేట,ఆగష్టు12,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేట గ్రామంలో దర్గాకు ఉత్తరం వైపు ఉన్న తిప్ప పైన నూతన జిఎల్ఆర్ఎస్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి మంగళవారం ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చంద్రశేఖర్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈవాటర్ ట్యాంక్ సుమారు 50లక్షల రూపాయలతో నిర్మిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షేక్ జిలానీ బాష, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఖాదర్‌వలి, వార్డు సభ్యుడు షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం



**మర్రిపాడు, ఆగష్టు12,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మర్రిపాడు మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎ.గోపినాథ్ ఆధ్వర్యంలో మంగళవారం మర్రిపాడు మండలంలోని 1-19సంవత్సరాల వయసుగల పిల్లలందరికీ ప్రభుత్వ,ప్రవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆల్‌బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో వైద్యాధికారి డాక్టర్ ఎ.గోపినాథ్ పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరునెలలకొకసారి ఆల్‌బెండాజోల్ మాత్రలు తీసుకోవా లన్నారు. తద్వారా విద్యార్థులు రక్తహీనతకు గురికాకుండా ఉంటారని, విద్యార్థులు టాయిలెట్‌కు వెళ్ళే సమయంలో కాళ్ళకు చెప్పులు వేసుకోవాలని, తాగే ముందు తినేముందు చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. తద్వారా విద్యార్థులు అనారోగ్యం బారినపడకుండా ఉంటారని, చదువులో ఆటల్లో రాణించగలరన్నారు. మండలంలోని పొలిరెడ్డిపల్లి జడ్పీహెచ్‌లో వైద్యాధికారి డాక్టర్ షేక్ మష్కూర్ అహ్మద్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మండల ఆరోగ్యవిస్తరణాధికారి షేక్ జావీద్, స్థానిక వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే



**కందుకూరు,ఆగష్టు 12 ప్రభాతవార్త:** కందుకూరు మండలంలోని అధికారులందరూ సమన్వయంతో పని చేయా లని శాసనసభ్యులు ఇంటూరి నాగే శ్వరరావు సూచించారు. స్థానిక ఎంపీ డీవో కార్యాలయంలో మంగళ వారం ఎంపీపీ ఎంపీపీ ఇంటూరి సుశీల అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు... సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని దానికి తగ్గట్లు అధికారులు అందరూ పనిచేసి కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు తీసుకురావాలన్నారు. గ్రామాల్లో ముఖ్యంగా నూతనంగా ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు త్వరిత గతిన పొజిషన్ సర్టిఫికెట్లను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.పంచాయతీరాజ్ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లో అభివృద్ధి పనులను ఎటువంటి ఆటంకాలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో మౌలిక వసతులైన రోడ్లు డ్రైన్లు నిర్మాణానికి అవసరమైన అంచనాలను తయారు చేయాలని అధికారులు సూచించారు.. అనంతరం ప్రజల దగ్గర నుంచి ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు.ఈ అర్జీలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లావణ్య, జడ్పిటిసి తొట్టెంపూడి అనసూయ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## బోడిగుడిపాడులో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు



**దగదర్తి, ఆగష్టు 12, ప్రభాతవార్త :** దగదర్తి మండలం బోడిగుడిపాడులో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రెండు సామాజిక వర్గాల చిచ్చు పెట్టడంతో చిలికిచిలికి గాలివానగా మారింది. దీంతో గ్రామం మంగళవారం నివురుగప్పిన నిప్పులా మారింది. స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మల్లి తిరుపతయ్యకు అదే గ్రామానికి చెందిన తాళ్లూరి వెంకటరమణయ్య, గడ్డె శ్రీహరిలకు రెండు రోజుల క్రితం ఐస్ బండి విషయంలో చిన్న గొడవ జరిగింది. శ్రీహరి వెంకట రమణయ్య, తదితరులు గొడవకు దిగారు. దీంతో పక్కనే ఉన్న ఓ మహిళ సర్దిచెప్పేందుకు ప్రయత్నించగా విచక్షణా రహితంగా దాడి చేయడంతో మహిళకు గాయాలయ్యాయి. దీంతో స్థానికులు డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని సర్ది చెప్పారు. ఈ విషయం మనసులో పెట్టుకున్న వెంకటరమణయ్య, శ్రీహరి మరో ఇద్దరితో కలిసి వ్యవసాయ పొలంలో పనిచేసుకుంటున్న మల్లి తిరుపతయ్య పై దాడి చేశారు. విచక్షణా రహితంగా దాడి చేయడంతో గాయపడిన తిరుపతయ్యను నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తలరించగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. కాగా ఈ విషయంపై బాధిత కుటుంబ సభ్యులు దగదర్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఓల్డ్ టౌన్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**కావలి,ఆగష్టు12ప్రభాతవార్త :** జిల్లా స్థాయి యోగా పోటీలలో కావలి ఓల్డ్ టౌన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయు రాలు సుజాత మంగళవారం తెలిపారు. ఈ నెల 10వ తేది నెల్లూరులోని అన్నమయ్య సర్కిల్ సమీపంలోని ఓవెల్ స్కూల్‌లో జరిగిన 5వ నెల్లూరు జిల్లా యోగా ఆసన క్రీడా పోటీలలో పలువురు విద్యార్థులు జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను రాష్ట స్థాయి పోటీలకు ఎంపిక అయ్యే విధంగా వారి ప్రతిభను తీర్చిదిద్దిన పీడి వెంకటసుబ్బయ్యను,రాష్ట స్థాయి పోటీలకు ఎంపకైన విద్యార్థులను ప్రధానోపాధ్యా యురాలు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదను పెంచుకోవాలి



**కావలి,ఆగష్టు12ప్రభాతవార్త ;** విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదను పెంపొందించుకోవాలని కావలి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మృదుల కోరారు. కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ ప్రభుత్వ గ్రంధాలయంలో జాతియ గ్రందాలయ శాస్త్ర పితామహుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్.ఆర్ రంగనాధన్‌గారి 133వ జయంతిని నిర్వహిఒచినారు. గ్రంధ పాలకుల దినోత్సవం కూడా జరుపుకోవడం అనవాయితీగా జరుగుతు ఒదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కావలి ఎపిపి మృదుల పాల్గొని గ్రందాలయ పితామహులు డాక్టర్ ఎస్సర్ రంగనాధన్ చిత్రపఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,లోక్ ఆదాలత్ సభ్యుడు ఎం. మాలకోండా రెడ్డి మాట్లాడుతూ తల్లితండ్రులు విద్యార్థులను తరచుగా గ్రంధాలయాలకు పంపి విజ్ఞానాన్ని పెంపోందించుకునే విదంగా ప్రోత్సహించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కావలి శాఖ గ్రంధాలయ అధికారి ఎస్.సునీత, స్థానిక సచివాలయం ఉద్యోగులు సుప్రజ, మరియు విజయ కళాకరులు అరవలపాటి మాల్యాద్రీ, శ్రీనివాసులు, చదువురులు పాల్గొని గ్రంధాలయ శాస్త్ర పితామహుడు ఎస్ఆర్ రంగనాధ్‌కు ఘనంగా నివాళురల్పించారు.

## అల్బెండోజల్ మాత్రలు మింగుదాం నులిపురుగులను నిర్మూలిద్దాం



**కావలి,ఆగష్టు12ప్రభాతవార్త :** మండలంలోని మార్కండేయ పురం ప్రాధమిక పాఠశాలలో మంగళవారం నేషనల్ డీ వార్మింగ్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి. చెన్న క్రిష్ణయ్య అశావాలంటీర్ అమలలు మాట్లాడుతూ అల్బెండోజల్ మాత్రలు మింగుదాం, కడుపులోని నులిపురుగులను నిర్మూలించి ఆరోగ్యంగా ఉందాం అని బాలబాలికలకు ఉపదేశించారు. స్పూన్ సాయంతో ట్యాబ్‌లెట్‌లను మింగించారు. భోజనం చేయక ముందు చేతులు ఎలా పరిశుభ్రంగా వుంచుకోవాలో వివిధ పద్దతులను మరోమారు గుర్తు చేశారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం స్నానం చేసి ఉతికిన బట్టలు ధరించాలని, వారానికి ఒక సారి గోర్లు కత్తిరించుకోవాలని, అరు బయట మలమూత్ర విసర్జన చేయడం వల్ల కలికే నష్టాలను వివరించారు. ఇంటి మరియు పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. బయట తిరిగే సమయంలో చెప్పులు లేకుండా తిరిగితే కలిగే ఇబ్బందులు వివరించారు. ప్రతి రోజు శుభ్రమైన మంచి నీటిని త్రాగాలని, ఆహారపదార్థలపై ఈగలు,క్రిములు వాలకుండా మూతలు కప్పి వుంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణా రెడ్డి, ఆయా జయమ్మ, తదితరులున్నారు.

## ఏపి సమస్యల పరిష్కారం కోసం మోఢీతో మాధవ్ బేటి



**కావలి,ఆగష్టు12ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట సమస్యల పరిష్కారం కోసం బిజేపి రాష్ట ఆధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఇటీవల న్యూడిల్లిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో బేటి జరిపారని బిజేపి రాష్ట అధికార ప్రతినిధి డి. విల్సన్ తెలిపారు. మంగళవారం కావలి బిజేపి కార్యలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజేపి చీప్ మాధవ్ నెల్లూరు జిల్లా పర్యటన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లోని అక్వా రైతుల సమస్యలు, పోగాకు రైతుల పరిష్కారం కోసం మాధవ్ ప్రధాని నరేంద్ర మోడీ తో చర్చించారని విశాలమైన తీర ప్రాంతం లోని చేపల పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం గురించి మాధవ్ ప్రధానితో మాట్లాడారని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు కోసం కృషికి బిజేపి సహకారం వుంటుందని చెప్పారు. యువత ఉపాధి కోసం పరిశ్రమల ఏర్పాటు కోసం చేసే కృషికి బిజేపి సహకారం వుంటుందని తెలిపారు. మండల నాయకత్వం ప్రతి సోమవారం మండల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చెయ్యాలి అన్నది రాష్ట అధ్యక్షులుగా మాధవ్ గారి పిలుపు అన్నారు. జిల్లా నాయకత్వం కలెక్టర్‌ని కలిసి సమస్యలు నివేదించాలి అన్నది మాధవ్ పిలుపు అని విల్సన్ గుర్తు చేశారు. క్యాడర్ టీడర్ మాధవ్‌ని అధ్యక్షులుగా నియామకం చేసిన తర్వాత బిజేపి క్యాడర్‌లో పెద్ద ఎత్తున జోష్ వచ్చింది అన్నారు. మాధవ్ పర్యటన వివరాలు నెల్లూరులోని వేదాయపాళెంలో ఛాయ్‌పై చర్చ కార్యక్రమం వుంటుందన్నారు.ఈ సమావేశంలో బిజేపి రాష్ట నాయకుడు రవీంద్రా రెడ్డి, బిజేపి పట్టణ ఆధ్యక్షుడు మందా కిరణ్ కుమార్, బాస్కర్, రాష్ట కిషాన్ మోర్చా ఉపాధ్యాక్షుడు మందా కిరణ్ కుమార్, బాస్కర్, రాష్ట కిషాన్ మోర్చా రాష్ట ఉపాధ్యక్షుడు కంచర్ల మురళీ కృష్ణ, బిజేపి రాష్ట నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందరం, దళిత మోర్చా రాష్ట ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, బిజేపి రాష్ట కౌన్సిల్ మెంబర్ వింతా రంగా రెడ్డి, బిజేపి రాష్ట కౌన్సిల్ మెంబర్ అమరా వెంకట సుబ్బారావు, పల్లపు తిరుపతయ్య, మాల్యాద్రీ, తదితరులున్నారు.

## జవహర్ బారతి డిగ్రీ కళాశాలలో నేషనల్ డీ వార్మింగ్ డే



**కావలిరూరల్,ఆగష్టు12ప్రభాతవార్త :** కావలిలోని జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో కమిషనరేట్ ఆప్ కాలేజి ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు మంగళవారం జాతియ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భ:గా రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సుబ్రహ్మణ్యం నాయుడు డీ వార్మింగ్ డే ప్రాముఖ్యతను వివరించారు. స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డా.ఆర్. మాల్యాద్రీ, రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ వి. వసుందరా దేవి, జనతా పేట నార్త్ హెల్త్ సెక్రటరీ ఎమ్.సుహాసిని, తదితరులు విద్యార్దులు అల్బెండోజల్ మాత్రలు పంపిణీ చేసి మింగించారు. ఈ కార్యక్రమంలో అశా కార్యకర్త స్వరూప, ఆధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బంది మరియు విశ్వోదయ రెక్టార్ డి. వినయ్ కుమార్ రెడ్డి, జవహార్ భారతి కరస్పాండెంట్ వి. సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## రహదారి వద్ద తాత్కాలిక సూచన బోర్డులు ఏర్పాటు



**చేజర్ల ఆగష్టు 12 ప్రభాతవార్త :** చేజర్ల మండలం పడమటి కండ్రిక గ్రామ సమీపం వద్ద ఆర్అండ్‌బి రహదారి త్రీవంగా దెబ్బతిని కుంగి పోవడంతో ఆ మార్గంలో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని భారత్‌మహాసేన అద్యక్షులు జూగుంట బాబు మంగళవారం తెలిపారు.ఈ సందర్బంగా ఆ రహదారి వద్ద తాత్కాలిక భద్రత చర్యలు చేపట్టారు.ఇసుక కట్టలు, కర్రలు అడ్డుగా పెట్టి ప్రమాద హెచ్చరికలను ఏర్పాటు చేసి ప్రయాణికులను అప్రమత్తం చేశారు.అనంతరం బాబు మాట్లాడుతు రహదారి పరిస్దితి చాలా దారుణంగా ఉందని ఇటీవల జరిగిన ఆటో ప్రమాదంలో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు.ఈ రహదారి చేజర్ల-కలువాయి మండలాలకు చెందిన ప్రయాణికులు, అధికారులు తరచు ప్రయాణం చేస్తుంటురని అన్నారు.అధికారులు తరచు ప్రమాదాలు జరుగుతున్నా చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌భి అధికారులు తక్షణం మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు భద్రత కల్పించాలని వారు కోరారు.

## మెరుగైన ఆరోగ్య సంరక్షణ కోసమే నులుపురుగుల నివారణ మందులు పంపిణీ



**కలువాయి ఆగష్టు 12 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని పాఠశాలల నందు 1 నుండి 19 సంవత్సరాలు నిండిన పిల్లలకు ఆల్‌బెండ్‌జోల్ మాత్రలను పంపిణి చేయడం జరిగిందని కలువాయి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ విజయలక్ష్మీ తెలిపారు.మంగళవారం జాతీయ నులుపురుగుల దినోత్సవం సందర్బంగా కలువాయిలోని బివిఎన్ఆర్ జడ్‌పిహైస్కూల్ అదే విధంగా మండల పరిషత్ ప్రాధమిక,ప్రాధమికోన్నత పాఠశాల నందు విద్యార్థులకునలుపురుగుల నివారణ మాత్రలను మింగించారు. పిల్లలలో మెరుగైన ఆరోగ్య సంరక్షణ ఎదుగుదల కోసంఈ మాత్రలను అందరికి అందజేయడం జరిగిందని ఆరోగ్య రిత్యా 20 వతేది మిగిలిన పిల్లలందరికి అందించడం జరుగుతుందని డాక్టర్ విజయలక్ష్మీ,డాక్టర్ రమ్యా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

## గోపసాని ప్రసాద్‌కు నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే



**కావలిరూరల్,ఆగష్టు12ప్రభాతవార్త :** కావలి పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన గోపసాని ప్రసాద్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి మంగళవారం ప్రసాద్ నివాసానికి చేరుకోని ఆయన భౌతిక కాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో 30వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక వార్డు నాయకులు పాల్గొన్నారు.

## మోగా బిఆర్‌సి సెంటర్‌లో విజయవంగా జరుగుతున్న పనులు



**కావలిరూరల్,ఆగష్టు12ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కావలి మండలం, కోత్తపల్లి గ్రామంలోని వై. మాధవ రావు మోగా బిఆర్‌సి సెంటర్‌లో సోమవారం నుండి గురువారం వరకు బిఆర్‌సి యాజమానులకు 5 జిల్లాలు బాపట్ల, పల్నాడు, ఒంగోలు, గుంటూరు, నెల్లూరు జిల్లాల సిబ్బందికి బిఆర్‌సి సెంటర్‌లో డిపియం రాజ్ కుమార్, అడిషనల్ డిపియం మునిరత్నం, ఎస్‌పియంయూ టీం మన్మోహన్, ఎడిఎ నాగరాజు, ఆధ్వర్యంలో మోగా బిఆర్‌సి సెంటర్ తరగతులు ప్రారంబించారు. ముందుగా డిపియం మాట్లాడుతూ బిఆర్‌సి సెంటర్ విధులు, భాద్యతలు వివరించారు. 365 డిజిసి పాటించడం వలన కలుగు ప్రయోజనాలను వివరించారు. మునిరత్నం సార్వత్రిక సూత్రలు వివరించారు. మోగా బిఆర్‌సి అవశ్యకత గురించి 4 దేస్ షెడ్యూల్ గురించి మన్మోహన్ వివరించారు.ఎడిఎ నాగరాజు పియండిఎస్ కిట్ తయారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మరియు కసాయాలు రైతులకు అందుబాటులో వుంచాలని తెలిపారు. ఎగ్ ఎమినో యాసిడ్,పంచగవ్య, దశపర్ని, పచ్చిమిర్చి, వెల్లుల్లి, ద్రావణం అన్ని రకాల కష్టాలు, మరియు క్వాలిటీ ఘన జివనామృతం గూర్చి వై. మాధవ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో 5 జిల్లాల బిఆర్‌సి ఓనర్లు, గ్రామ రైతులు, ఎపిసిఎన్ఎప్ సిబ్బంది, మోంటర్ కళావతి, యంటి భవాని, హెచ్ఎన్ఎన్ఎప్ఎప్ సుధ మాల్యాద్రీ ఐసిఆర్‌పి ప్రబాకర్,స్వర్ణ పాల్గోన్నారు.

## గృహ నిర్మాణాల విషయంలో అలసత్వం వద్దు



**కోవూరు , ఆగస్టు 12ప్రభాతవార్త :** కోవూరు మండలంలో కాలనీల్లో జరుగుతున్న గృహ నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాల యంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ డీఈ వెంకటేశ్వర్లురెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు ఒక లక్ష్యాన్ని ఇవ్వడం జరిగిందని, ఆ లక్ష్యాన్ని పూర్తిచేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 2.0 రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అనంతరం ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వారీగా సమీక్షించారు.

## నులిపురుగులు మానవుని జీర్ణ వ్యవస్థను బలహీన పరుస్తాయి



**కోవూరు , ఆగస్టు 12ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ నులిపురుగులు మానవుని జీర్ణ వ్యవస్థను బలహీనపరచి రక్తహీనత కలిగిస్తాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ నులిపురుగుల నివారణకు గానూ ఆల్బెండజోల్ మాత్రలను ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పక వేసుకోవాలన్నారు. అనంతరం మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి డిప్లమా కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంధ్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ, అధ్యాపకులు, విభాగాధిపతులు, డిప్లమా విద్యార్థులు ఉన్నారు.

## నేడు ప్రారంభోత్సవం



**కోవూరు , ఆగస్టు 12ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ అకాడమి ఆధ్వర్యంలో రూ. 12 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన మరుగుదొడ్లను బుధవారం ప్రారంభిస్తున్నట్లుఎడ్యుకేషనల్ అకాడమి ఛైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఈ పాఠశాలలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా తమ అకాడమి ఆధ్వర్యంలో ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోఎడ్యుకేషనల్ అకాడమి ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లికార్జున రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు , ఆగస్టు 12 ప్రభాతవార్త :** కోవూరు మండలానికి సంబంధించి పీజీఆర్ఎస్‌లో వచ్చే ఫిర్యాదులపై సంబంధిత గ్రామ రెవెన్యూ అధికా రులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ-4 కింద ఎంపికైన కుటుంబాలకు సంబంధించి వారికి అవసరమైన మేర సహకారం అందించేలా మార్గదర్శలను గుర్తించాలన్నారు. అదేవిధంగా కోవూరు మండలంలోని చెర్లోపాలెం, పడుగుపాడు, కోవూరు గ్రామ పంచాయతీల్లో గతంలో కాలనీల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇన్ని సంవత్సరాలుగా నిర్మాణం చేపట్టని వారిని గుర్తించి అటువంటి వారి వివరాలను తక్షణమే అందజేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## క్వారీలో పనికి వెళ్లి హిటాచీ డ్రైవర్ గుండెపోటుతో మృతి



**రాపూరు,ఆగష్టు12ప్రభాతవార్త :** మండలంలోని పులిగిలపాడులోని ఒక క్రషర్‌లో డ్యూటికి వెళ్లి పులిగిలపాడు గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాసులు (35) మృతి చెందాడు. మృతుడు క్రషర్‌లో హీటాచి డ్రైవర్‌గా పనిచేస్తూంటాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి డ్యూటికి వెళ్లిన మృతుడు తెల్లవారుజామున గుండెపోటుకు గురై మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కుటుంబసభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్దలానికి చేరుకోని అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాపూరు సిహెచ్‌సికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జిల్లా ఎస్పిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు చిడదల శ్రీనివాస్ మాదిగ



**నెల్లూరు క్రైమ్, ఆగష్టు 12, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా ఎస్పి కృష్ణకాంత్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు చిడదల శ్రీనివాస్ మాదిగ మర్యాదపూర్వకంగా మంగళవారం జిల్లా ఎస్పి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ ఐపీఎస్ ఉమేష్ చంద్ర ఆశయాలను ఎస్పి కృష్ణకాంత్ కొనసాగిస్తున్నారని అన్నారు. అలాగే జిల్లాలో యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని ఒక మంచి సమాచారం మన జిల్లాలో శాంతి భద్రత విషయంలో మొదటి వరుసలో ఉండాలని భావిస్తున్నామన్నారు. ఎస్పీ కృష్ణకాంత్ ఉన్నత స్థానాలను మరెన్నో అధిరోహించాలని ఆయన కోరారు.

## భీమేశ్వర దేవస్దానం చైర్మన్‌గా పగడాల రఘురామయ్య



**సంగం ఆగస్టు12 ప్రభాతవార్త :** సంగం మండలం వంగల్లు భీమేశ్వరస్వామి దేవస్దానం చైర్మన్‌గా పగడాల రఘురామయ్యని నియమిస్తు దేవాదాయశాఖ ఉత్తర్వులు జారి చేసింది. ఈసందర్బంగా నూతన చైర్మన్ పగడాల రఘురామయ్య మాట్లాడుతు తనపైన అపార నమ్మకంతో భీమేశ్వరస్వామి దేవస్దానం చైర్మన్‌గా ఎంపిక చేసిన దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. భీమేశ్వరస్వామి ఆలయం అభివృద్దికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.అలాగే రఘురామయ్య అభిమానులు ఆయనను అభినందించారు.

## ప్రతిపక్షంలో ఉన్నా.. వైఎస్ఆర్‌సీపీలోకి తగ్గని వలసలు!



**నెల్లూరు రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** నెల్లూరు రాంజీ నగర్‌లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో, పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నెల్లూరు సిటీ ఇన్ ఛార్జీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డికి మద్దతుగా 15వ డివిజన్ యువత పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. లోకేష్, అజయ్, గుణవంత్ ఆధ్వర్యంలో 100 మంది యువత సభ్యత్వం స్వీకరించగా, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత, ప్రస్తుత ప్రభుత్వ విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున జై వైఎస్ఆర్‌సీపీ నినాదాలు చేశారు. సమావేశ ప్రాంగణం నినాదాలతో మార్మోగిపోగా, యువతలో ఉత్సాహం ఉప్పొంగింది.

**– యువతే రాష్ట్ర భవిష్యత్తు – వారికి ప్రాధాన్యం వైఎస్ఆర్‌సీపీలో మాత్రమే : చంద్రశేఖర్ రెడ్డి**

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మా పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎప్పుడూ యువతకు సముచిత ప్రాధాన్యత ఇస్తుంది. మీలో ప్రతి ఒక్కరి ప్రతిభను గుర్తించి, సరైన అవకాశాలు కల్పించడం మా కర్తవ్యం. మీరు ఈరోజు చేరిన నిర్ణయం, రాబోయే రోజుల్లో మీ భవిష్యత్తును మాత్రమే కాకుండా, రాష్ట్ర భవిష్యత్తును కూడా మారుస్తుంది అని అన్నారు.

## జగన్ మౌనం.. ఎన్డీఏకి మద్దతా? నారపరెడ్డి ఎద్దేవా



**నెల్లూరు రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఎన్డీఏ కూటమి తీరుపై ప్రశ్నించకుండా మౌనం వహించడంకి అర్థం ఏంటని..? ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం నెల్లూరు ఇందిరా భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ దేశంలో అప్రజాస్వామికంగా ఓటర్ల జాబితా లోపాలను ఆధారాలతో సహా రాహుల్ గాంధీ బయట పెట్టిన, రాష్ట్ర ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ నోరు విప్పకపోవడం విడ్డూరమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా కంటే ఎక్కువ ఓట్లు పోలయ్యే అంశంపై రాహుల్ గాంధీ ఢిల్లీ మీడియం వివరించి చెప్పిన మాట్లాడే ధైర్యం జగన్‌కు లేదని అన్నారు. ఎందుకంటే నరేంద్ర మోడీని ఎదిరించడానికి ఆయన భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో చేసిన అవకతవకలు బయటపడతాయనే భయంతోనే జగన్ మౌనం వహిస్తున్నారు. కేసుల భయంతో మౌనంగా ఉండే పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి లేదు. ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నించే ధైర్యం ఒక్క కాంగ్రెస్‌కే ఉంది అని నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసురాలిగా షర్మిల నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాడేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉంది అని నారపరెడ్డి స్పష్టం చేశారు.

## మైనార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా రఫీ



**అనుమసముద్రంపేట, ఆగస్టు12,ప్రభాతవార్త :** దళిత గిరిజన మైనార్టీ సంఘాల జెఏసి జిల్లా మైనార్టీ విభాగ యువత అధ్యక్షుడిగా ఏఎస్‌పేట మండలం రంగన్నపాడు గ్రామానికి చెందిన షేక్ రఫీని ఎంపిక చేశారు. మండల అధ్యక్షుడిగా రాజవోలు గ్రామానికి చెందిన షేక్ ఖాజా హుస్సేన్ ను ఎంపిక చేసినట్లు జెఏసి వ్యవస్థాపక అధ్యక్షుడు పాలకీర్తి రవి తెలిపారు. ఆమేరకు ఆయన మంగళవారం మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని కెకె రెసిడెన్సీలో సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన మైనార్టీ సంఘాల జెఏసి తరపున పార్టీలతో సంబంధం లేకుండా దళిత గిరిజన మైనార్టీల సమస్యలపై జెఏసి నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. దళిత గిరిజన మైనార్టీ సంఘాల హక్కులతోపాటు వారి కుటుంబాలకు ప్రభుత్వాల నుండి అందాల్సిన మౌళిక సదుపాయాల కోసం తమ జెఏసి నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రస్తుతం దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి దాడులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నూతనంగా పదవులు చేపట్టిన యువత తమ జాతి సోదరుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలన్నారు. జిల్లా యువజన మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రఫీ మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తనకు ఇచ్చిన పదవికి వన్నె తెచ్చేట్టు పనిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర జెఏసి అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు సముద్రాల దావీదు, రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షురాలు చల్లా మాధవి, నెల్లూరు జిల్లా దళిత యూత్ వింగ్ అధ్యక్షుడు తుమ్మ వాసు, ఏఎస్‌పేట మండలానికి చెందినఅల్లాబక్షు, మన్సూర్, షరీఫ్, ప్రదీప్, హారీష్, ప్రసాద్, ఆసిఫ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తురిమెర్లలో పొలం పిలుస్తోంది




**దగదర్తి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలోని తురిమెర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ రూ.5వేలు పేమెంట్ జరిగిన తర్వాత చాలా మంది రైతులు పీఎం కిసాన్ రూ.2వేలు డబ్బులు జమ కాలేదని వ్యవసాయశాఖలోని సిబ్బందిని సంప్రదిస్తున్నారని వారు రకరకాల కారణాల వలన పీఎం కిసాన్ పోర్టల్‌లో అనర్హులుగా ఉన్నట్లు కనుగొనడం అయిందని కావున పీఎం కిసాన్ పథకానికి అర్హులైనప్పటికి పోర్టల్‌లో అనర్హులుగా పరిగణింపబడి వారికి ఆ పేమెంట్ అందడం లేదని కావున అలాంటి ఐతులు వారి ఆధార్ కార్డు 1బీ, ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్‌తో ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులను సంప్రదించవలసిందిగా తెలిపారు. తద్వారా వారికి రావాల్సిన అన్ని ఇన్స్టాల్మెంట్లు తర్వాత విడతలో జమ చేయబడుతుందని తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని తెలియజేశారు. 50శాతం సబ్సిడీ పోను జీలుగు విత్తనాలు రూ.61.50, జనుము విత్తనాలు రూ.54.50 ఒక కేజీ వంతున అందుబాటులో ఉన్నాయని, కావున రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



**వింజమూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వింజమూరులోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు విద్యార్థులకు నులి పురుగుల నియంత్రించే ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఏఎన్ఎం బి.విజయ లక్ష్మీ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులందరికి ఈ మాత్రలను మింగించారు. నులిపురుగులు శరీరంలో ఉన్న పిల్లలు, కిశోర బాలికలు వివిధ ప్ర మాద కరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె తెలిపారు. రక్తహీనత పోషకాహార లోపం ఆకలి మందగించడం నీరసం ఆందోళన కడుపు నొప్పి వికారం వాంతులు విరోచనాలు, బరువు తగ్గడం తదితర లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అందుచేతనే ఆగస్టు 12వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూ లన కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు. మాత్రమే వేసుకోవడం వల్ల రక్తహీనతను నివారించి పోషకాల గ్రాహ్యతను మెరుగు పరుస్తు ందన్నారు. చదువుప ఏకాగ్రతను నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.అంకిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ




**సైదాపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న పాఠశాల అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్ధులకు ఆల్బెం డజోల్ మాత్రలు వైద్య సిబ్బంది మంగళ వారం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వైద్యాధికారి శ్రావణి గులించర్ల గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్ధులకు మందులు మింగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్ధి దశ నుంచే అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన పెరగాలి

**– డీఎఫ్ఓ వి.శ్రీనివాసులురెడ్డి**



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగస్టు 11 ప్రభాతవార్త :** అగ్ని ప్రమాదాలు, వాటి ముందస్తు నివారణా మార్గాలపై నెల్లూరు జిల్లా అగ్నిమాపక కేంద్రం దృష్టి సారించింది. నెల్లూరులోని రైల్వే ఫీడర్స్ రోడ్డులో ఉన్న అగ్ని మాపక కేంద్రంలో ప్రమాదాల నివారణపై అగ్ని మాపకశాఖ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. సోమవారం పాఠశాల విద్యార్ధులకు అగ్ని ప్రమాదాలు, వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని ఓవెల్ స్కూల్ విద్యార్ధులు అగ్ని మాపక కేంద్రంలో సందడి చేశారు. ఒక్క సారిగా 400 మంది విద్యార్ధులు తమ స్కూల్ బస్సుల్లో తరలివచ్చి అగ్నిమాపక అధికారులు చేపట్టిన అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు వివిధ ప్రదేశాల్లో అనుకోకుండా సంభవించే అగ్ని ప్రమాదాలు, జాగ్రత్తలు, నివారణ మార్గాలపై అధికారులు సూచనలిచ్చారు. ఇళ్లలో అపార్టుమెంట్లలో పెద్ద పెద్ద భవంతుల్లో, గ్యాస్ సిలిండర్ల ద్వారా సంభవించే అగ్ని ప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ద్వారా, సీఓ 2, డ్రైకెమికల్ పౌడర్ ద్వారా సంభవించే అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్ని మాపక అధికారి వి.శ్రీనివాసులురెడ్డి, ఇన్‌ఛార్జ్ ఏడీఎఫ్ఓ డేవిడ్ సన్, ఫైర్ మ్యాన్ రామకృష్ణ, తజ్ మల్ హుస్సేన్, పి.హుమాయూన్ ఖాన్, జే.అనిల్, అగ్నిమాపక కేంద్రం సిబ్బంది, ఓవెల్ స్కూల్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంధపాలకుల దినోత్సవ కార్యక్రమం



**నెల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త – వైద్యం :** డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ గ్రంధాలయ పితామహుని జయంతిని పురస్కరించుకుని ఈ రోజు జిల్లా కేంద్ర గ్రంధాలయం నందు వారి పుట్టిన రోజు సందర్భంగా గ్రంధపాలకుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గత జులై 31న, పదవి విరమణ చేసిన ఉత్తమ గ్రంధపాలకుడు, గత 30 సంవత్సరాల నుండి గ్రంధాలయానికి ఈనాడు దినపత్రిక ను తెప్పించుటతో పాటు గత 25 సంవత్సరాల నుండి ఈనాడు దినపత్రిక జిల్లా ఎడిషన్ ను తానే స్వంతంగా నెల వారీగా బైండింగు చేయించి రిఫెరెన్స్ నిమిత్తం పాఠకులకు అందుబాటులో ఉంచిన శ్రీ కలికి రవీంద్రనాథ్‌రెడ్డి, రిటైర్డ్ గ్రంధపాలకుని ఈ సందర్భంగా ఉత్తమ గ్రంధపాలకుని సన్మానించుట జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కే.కుమార్ రాజాతో పాటు కేంద్ర గ్రంధాలయం సిబ్బంది జితేంద్ర, కృష్ణయ్య, మేరీ గ్రేస్, గిరిజమ్మతో పాటు పాఠకులు పాల్గొన్నారు. కుమార్ రాజా, కార్యదర్శి జిల్లా గ్రంధాలయ సంస్థ.

## భారీ వాహనం రాకతో స్తంభించిన రాకపోకలు



**ఉదయగిరి, ఆగస్టు 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోకి భారీ వాహనం రాకతో మార్కెట్ మెయిన్ రోడ్డు వద్ద రాకపోకలు కొంత సేపు స్తంభించిపోయాయి. భారీ వాహనం రావడంతో దుకాణాలకు ఉన్న విద్యుత్ సర్వీసు వైర్లు తెగిపోవడంతో కొంత సేపు అంతరాయం ఏర్పడింది. దీంతో బస్సులు ఆటోలు నిలిచిపోయాయి ఉదయగిరి మీదుగా జాతీయ రహదారి నిర్మించినప్పటికి భారీ వాహనాలు పట్నంలోకి రావడం విడ్డూరంగా ఉందని పట్నం వాసులు వాపోతున్నారు.

## చిన్న ప్రీమియం పెద్దభద్రత



**వింజమూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త :** ప్రస్తుత సమాజ పరిస్థితులను బట్టి జీవితానికి రక్షణ కల్పించేందుకై ఎస్‌బీఐ శాఖ చిన్న ప్రీమియం పెద్ద భద్రత పేరుతో పథకాన్ని ప్రారంభించినట్లు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాటి పేర్కొన్నారు. మంగలవారం స్థానిక ఎసీబీఐ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా గులాటి, రీజనల్ బీఎస్ఎన్ స్వామి విచ్చేశారు. ముందుగా స్థానిక బ్రాంచ్ చీఫ్ మేనేజర్ వై.రామకృష్ణ తన సిబ్బందితో కలిసి స్వాగతం పలికారు. బ్రాంచ్‌లో ఖాతాదారులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డ్స్ నిర్వహణ పరిశీలించారు. అనంతరం ఎస్‌బీఐ కార్యాలయంలో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దినేష్ గులాటి మాట్లాడుతూ జన సురక్ష పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన సామాజిక భద్రత అంశాలపై వివరించారు. సమాజంలోని పేదలు, వెనుకబడిన వర్గాలకు ఆర్ధిక భద్రత కల్పించడమే ఈ పథకాల లక్ష్యం అన్నారు. దేశంలో దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న పేదలు, వెనుకబడిన ప్రజలకు సకాలంలో సహాయం అందించడం ఈ పథకం యొక్క దార్శనియకత అన్నారు. ఊహించిన సంఘటనలు, ఆర్ధిక అనుశ్చితలు నుండి మానవ జీవితాన్ని కాపాడుకోవాల్సిన అవసరం కొరకు ఈ మూడు పథకాలు ప్రజల సంక్షేమానికి అంకితం చేస్తున్నామన్నారు. గ్రామ స్థాయి సురక్ష కార్యక్రమం జులై ఒకటో తేదీ నుండి సెప్టెంబర్ 30వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన వార్షిక ప్రీమియం 20 రూపాయలతో రెండు లక్షల రూపాయలు భీమా పొందవచ్చు అన్నారు. అలాగే ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన వార్షిక ప్రీమియం 436 రూపాయలతో ప్రమాద భీమా యోజన రెండు లక్షలు వరకు పొందవచ్చు అన్నారు. వయోపరిమితి 18 నుండి 50 సంవత్సరాల వారు అర్హులన్నారు. జన సురక్ష పథకాలు ద్వారా భద్రత లేని వారికి భద్రత కల్పించడమే ముఖ్య లక్ష్యం అన్నారు. మరిన్ని వివరాలు కొరకు స్థానిక బ్రాంచ్‌ను సంప్రదించి మరిన్ని బ్రాంచ్ సేవలను తెలుసుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మాజీ నగదు అధికారి వి.కోటేశ్వరరావు, డిప్యూటీ మేనేజర్ షేక్ షబ్బీర్, డిప్యూటీ మేనేజర్ ఓం ప్రకాష్, సర్వీస్ మేనేజర్ విజయ్ కృష్ణ, క్యాషియర్ మహేష్, సీనియర్ అసోసియేట్ సుబ్బు కృష్ణ, సురేష్, పెంచలయ్య, శ్రావణి, మహేష్, ఎఫ్ఓఎస్ బ్రహ్మయ్య, ఏపీఎం సుధాకర్, పొదుపు మహిళలు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాంత్ రెడ్డి విచారణలో కీలక సమాచారం

**నెల్లూరు క్రైమ్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** అక్రమ మైనింగ్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసిపి నేత బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని న్యాయస్థానం పోలీస్ కస్టడీకి ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంతో నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు మంగళవారం ఉదయం జిల్లా కేంద్ర కార్యాలయం నుండి శ్రీకాంత్ రెడ్డిని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రానికి తీసుకెళ్లారు. పోలీసు విచారణలో బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి నుండి ముఖ్యమైన సమాచారాన్ని పోలీసులు సేకరించినట్లు తెలిసింది. విజయవాడలోని కొందరు వ్యక్తులతో జరిపిన ఆర్థిక లావాదేవీల గురించి శ్రీకాంత్ రెడ్డిని అధికారుల బృందం ప్రశ్నించినట్లు సమాచారం. గూడూరు సమీపంలో సుమారు 100 ఎకరాల పరిధిలో ఏర్పాటుచేసిన లేఔట్ పెట్టుబడులపై పోలీసులు ఆరా తీశారు. హైదరాబాదులో నిర్మిస్తున్న బహుళ అంతస్థుల భవనం గురించి, అలాగే హైదరాబాదులో పీజీ హాస్టల్ నిర్వహిస్తున్న ఓ మహిళ పేరును, ఆమెతో శ్రీకాంత్ రెడ్డికి ఉన్న ఆర్థిక సంబంధాల గురించి కూడా పోలీసులు ప్రస్తావించినట్లు విశ్వసనీయ సమాచారం. పలు ప్రశ్నలను పోలీసులు విచారించే సమయంలో తనకేమీ తెలియదు అని శ్రీకాంత్ రెడ్డి బదులిచ్చారు. కానీ ఆధారాలతో పోలీసులు ప్రశ్నిస్తుండగా శ్రీకాంత్ రెడ్డి నీళ్లు నమిలారు. మొత్తం మీద తొలిరోజు విచారణలో పలు విషయాలను పోలీసులు రాబట్టినట్టు సమాచారం.

## ఉరి వేసుకోని యువకుడు మృతి



**రాపూరు, ఆగష్టు12ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులో మంగళవారం ఇంట్లో ఉరేసుకోని బిక్కి కిశోర్(25) మృతి చెందాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు మృతుని కుటుంబ సభ్యులు రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తిరిగి ఇంటికి రాగా కిశోర్ ఉరేసుకోని వున్నట్లు గుర్తించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే కిశోర్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బోగోలు లో నేషనల్ డివార్మింగ్ డే ప్రోగ్రామ్



**బిట్రగుంట ఆగస్టు 12 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో మంగళవారం నేషనల్ డివార్మింగ్ డే ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు నులిపురుగులనివారణ మందులను పంపిణి చేసి మింగించారు.నేషనల్ డివార్మింగ్ డే ప్రోగ్రామ్ లో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య పరిశీలకులు రామ్మోహన్ తిప్ప గురుకుల పాఠశాల ను సందర్శించి కార్యక్రమం ను పరిశీలన చేసి పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యానికి రక్షణ ఆల్బెండజోల్



**వింజమూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త :** వింజమూరు వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక సుజాతనగర్ కాలనీలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమంలో ఐసీడీఎస్ అసిస్టెంట్ సీడీపీఓ శర్మిష్ట పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె అంగనవాడీ కేంద్రంలోని చిన్నారులకు నులిపురుగుల మాత్రలను మింగించారు. ఈ నులిపు రుగుల మాత్రల ద్వారా చిన్నారులకు ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. పోషకాహార లోపాన్ని నివారి ంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ తేజస్విని, అంగన్‌వాడీ కార్యకర్త బి.శారద, ఆశా కార్యకర్త నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పవిత్రోత్సవాలు




**కోవూరు , ఆగస్టు 12 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, మహాసుదర్శన హోమం కార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కేతిరెడ్డి సుమన్, ఏ. శ్రీనాథ్ ప్రసాద్, టి. మల్లికార్జునరావు, కారంశెట్టి కిరణ్‌కుమార్, కమలాకర్, అభిషేక్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు శ్రీకాంతాచార్యులు, రాఘవాచార్యులు, కృష్ణమాచార్యులు, సుదర్శనాచార్యులు, సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## తక్షణమే పీఆర్‌సీ కమిషన్ ఏర్పాటు చేయాలి




**కోవూరు , ఆగస్టు 12ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న ఏపీఎస్ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్‌లో మంగళవారం మధ్యాహ్నం భోజన విరామం సమయంలో ఏపీపీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జోనల్ నాన్ ఆపరేషన్ కార్యదర్శి ఎం. ఎల్లయ్య మాట్లాడుతూ వేతనాల సవరణ అయిపోయి రెండు సంవత్సరాలు పూర్తయినందున. వెంటనే ఐఆర్ ప్రకటించాలన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాడ్యుటీ, ఎన్‌కాష్‌మెంట్ చెల్లింపులు తక్షణమే చేపట్టాలన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఆర్టీసీలో పదోన్నతులు లేవని, వెంటనే వాటిని ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులను మంజూరు చేయాలన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను స్వయంగా ప్రభుత్వం లేదా సంస్థ ద్వారా కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్‌డీ సాజుద్దీన్, జెడ్ డబ్ల్యూఎస్ కార్యదర్శి కె. సుధాకర్‌రావు, అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, టిఆర్ఎస్ కార్యదర్శి ఆర్‌వీ భాస్కర్‌రావు, అధ్యక్షులు కేఎస్‌రావు, స్టోర్స్ కార్యదర్శి వి. దయాకర్, అధ్యక్షులు పి. బ్రహ్మయ్య, తదితరులు ఉన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు , ఆగస్టు 12ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రావణమాసంలో వచ్చే పవిత్రోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కేతిరెడ్డి సుమన్, అరుణ, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## ఈ-పంట నమోదు తప్పనిసరి



**కోవూరు , ఆగస్టు 12ప్రభాతవార్త :** ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతు ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ-పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకునే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర ఈ -పంట నమోదు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వరిలో రంగు మారిన గింజలు ఎక్కువగా ఉందని దీనికి శాస్త్రవేత్తలు టిల్ట్ 200 ఎంఎల్ ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాలని సూచించారు. వాతావరణంలో వచ్చిన మార్పు వలన ఈ రంగు మారిన గింజలు వచ్చాయన్నారు. ఇది ఫంగల్ బ్యాక్టీరియా వలన వస్తుందని ఈ సందర్భంగా ఆమె రైతులకు తెలియజేశారు. మండల వ్యవసాయాధికారిణి టి. రజని మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ నిధులు కొంతమంది రైతులకు ఎన్‌పీసీఐ లింక్ లేనందువలన , జీఎస్‌డబ్ల్యూఎస్ సర్వేలో లేనివారికి ఈ నిధులు పడలేదన్నారు. ఎన్‌పీసీఐ లింక్ లేని రైతులు బ్యాంకుకు వెళ్లి తమ ఆధార్‌ను బ్యాంక్ ఖాతాను అనుసంధానం చేసుకోవాలన్నారు. జీఎస్‌డబ్ల్యూఎస్ సర్వేలో లేని రైతులు సచివాలయానికి వెళ్లి సర్వే చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు రామలక్ష్మి, నారాయణ, రైతులు ఉన్నారు.

## చెత్త తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు , ఆగస్టు 12ప్రభాతవార్త :** కోవూరు మండలానికి సంబంధించిన అన్ని పంచాయతీల కార్యదర్శులు చెత్త తరలింపు విషయంలో అలసత్వం లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలో జరుగుతున్న చెత్త తరలింపు కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ఆకస్మిక పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా తమ ఇంట్లోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త రూపంలో మీ ఇళ్లకు వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలన్నారు. వాటి ద్వారా చెత్త నుంచి సంపద కేంద్రాల్లో రైతులకు ఉపయోగపడే ఎరువులను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం




**కోవూరు , ఆగస్టు 12 ప్రభాతవార్త :**ఆంజనేయ స్వామి వారి పవిత్రోత్స వాల ముగింపు సందర్భంగా మంగళ వారం ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ కార్యక్రమాన్ని కడు కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు శ్రీకాంతాచార్యులు, నాగరాజాచార్యులు, సుదర్శనాచార్యులు సీతారాముల కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని కనులారా గాంచినా, చెవులారా విన్నా ముక్తి కలుగుతుందని భక్తులకు వివరించారు. రుత్వికులు శ్రీకాంతాచార్యులు, రాఘవాచార్యులు, కృష్ణమాచార్యులు, సుదర్శనాచార్యులు, సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను, అన్నప్రసాదాలను అందజేశారు. ప్రసాద వితరణ కార్యక్ర మానికి ఉభయకర్తలుగా సాయం వరదయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు సాయం కృష్ణచైతన్య, శ్రావణి దంపతులు వ్యవహరించారు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు మద్దతు ధర పొందాలంటే ఈ పంట తప్పనిసరి



**సైదాపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త** రైతులు పండించిన ప్రతి పంటకు మ ద్దతు ధర పొందాలంటే తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని మం డల వ్యవసాయాధికారిణి హైమావతి అ న్నారు. మండల పరిధిలోని మర్లపూడి, కొమ్మిపాడు గ్రామంలోని రైతు సేవా కేంద్రం పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె రైతులు వేసిన పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథ కాలు పొందాలంటే తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఈ పంట నమోదుతో వ్యవసాయ పథకాలు అయిన వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా వచ్చే పనిముట్లు, స్పేయర్లు, క్రాప్ ఇన్సూరెన్స్, పచ్చిరొట్ట విత్తనాలు రాయితీ, వరి విత్తనాల రాయితీ వంటి పథకాలకు అర్హులని హైమావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో రజత పతకం సాధించిన చైతన్య కృష్ణ



**ఉలవపాడు, ఆగస్టు 12, ప్రభాతవార్త** చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చైతన్య కృష్ణ రాష్ట్ర స్థాయిలో రజత పతకం సాధించినట్లు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.జ నార్ధన్‌రావు తెలియజేశారు. ఈనెల 9,10వ తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి పారా అథ్లె టిక్స్ పోటీలలో పాఠశాలలో 8వ తరగతి చదు వుతున్న ఎస్.చైతన్య కృష్ణ షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించి రజత పతకం కైవసం చేసుకున్న ట్లు పాఠశాల వ్యాయామ అధ్యాపకుడు ఒగుబోయిన శ్రీనివాసులు తెలియజేశారు. విద్యార్థి రజత పతకం సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఆర్.సుధాకర్, నెల్లూరు జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీలు కే. యాదగిరి, టీసీ మాల్యాద్రి నాయుడు, గ్రామస్తులు అభినందించారు.

## చెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్‌గా మందిపాటి శ్రీహిరెడ్డి



**సంగం ఆగస్టు12 ప్రభాతవార్త** సంగం మండలం మర్రిపాడు గ్రామంలోని చెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్‌గా మందిపాటి శ్రీహరిరెడ్డి ని నియమిస్తు దేవదాయశాఖ ఉత్తర్వుజారి చేసింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్ శ్రీహిరెడ్డి మాట్లాడుతు తన పైన నమ్మకంతో దేవస్థానం చైర్మన్‌గా చేసిన దేవాదాయశాక మంత్రి ఆనంరామనారాయణరెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలిపారు. ఆలయ అభివృద్దికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా ననిఅన్నారు.ఈ సంరద్భంగా ఆయన అభిమానులు ఆయనను అభినం దించారు.

## లైబ్రరీ సందర్శన వలన అనేక ఉపయోగాలు



**కోవూరు , ఆగస్టు 12ప్రభాతవార్త :** కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి లైబ్రరీ సందర్శన చేసి పుస్తక పఠ నంపై దృష్టి సారిస్తే వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలు గులోకి వచ్చే అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన తెలియజేశారు. కోవూరు మండలం నేతాజీనగర్‌లోని వైకేఆర్అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం లైబ్రరీ సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నేషనల్ లైబ్రేరియన్స్ డే సందర్భంగా డాక్టర్ ఎస్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైబ్రరీలో అనేక మంది మహనీయుల, చరిత్ర కారుల సైన్స్ సంబంధించిన మహనీయుల గ్రంథాలు ఎన్నో ఉన్నాయని, వాటి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ లైబ్రరీ విభాగానికి చేసిన సేవలు ఇతరులకు స్ఫూ ర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ ప్రసాద్, మధుసూదన్‌రావు, అధ్యాపకులు ఉన్నారు.

## బదలీ అయిన రెవిన్యూ ఉద్యోగులకు ఘన సన్మానం



**బుచ్చి ఆగష్టు 12 ప్రభాత వార్త** బుచ్చిరెడ్డిపాళెం తహ సిల్దారు కార్యాలయంలో బదలీ అయిన రెవిన్యూ ఉద్యోగులను తహసిల్దారు అంబటి వెంకట ేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ముగ్గురు విఆర్ఒలు , నారా యణరెడ్డి, తిరుమలేష్, సౌమ్య లు సాదరణ బదలీలలో బాగం గా బదలీ అయ్యారు. అలాగే విలేజి సర్వేయర్లు కిరణ్, సుబ్రమ ణ్యం, భవానీ శంకర్,దివిజా, హరిత, ప్రిస్కిల్లా,లికిత్, బాదుల్లా తదితరులు బదలీ కాగా వారిని శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తహసిల్దారు వెంకటేశ్వర్లు మాట్లాడుతు ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదలీ అనేది సర్వసాధారణమని అన్నారు. బదలీ అయిన వారందరు బుచ్చిరెడ్డిపాళెం మంచి పేరు తెచ్చుకున్నారు. అలాగే బదలీ అయిన చోట కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన వారికి సూచించారు. ఈకార్యక్రమంలో సర్వేయర్ కిరణ్, ఎఎస్ఒ ఎన్, శ్రీనివాసులు, ఆర్ఐ శాంతి ప్రియ, సీనియర్ అసిస్టెంట్ విజయ కుమారి, జూనియర్ అసిస్టెంట్ సుహాసిని, అన్వేష్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.







## బర్మశాల్ గుంట ఇళ్ల సమస్యకు పరిష్కారం కోసం కృషి చేస్తాం

- ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి
- రైల్వే ఖాళీ చేయమన్న హెచ్చరికలపై బాధితుల ఆవేదన
- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హావీ



**నెల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీసులో వైఎస్ఆ ర్సిపి నెల్లూరు జిల్లా వర్కిం గ్ ప్రెసిడెంట్, సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డిని 52వ డివిజన్ ఇన్‌చార్జ్ మహబూబ్ భాషా ఆధ్వర్యంలో బర్మశాల్ గుం ట రైల్వే స్థలాల్లో నివసిస్తు న్న ప్రజలు కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రజలు మాట్లాడుతూ రైల్వే అధికారులు ఈనెల 19వ తేదీ లోపు ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారని, కానీ గతంలో కలెక్టర్ ప్రత్యామ్నాయ గృహాలు కేటా యిస్తామన్న హామీ ఇంకా నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ రెడ్డి వారితో మాట్లాడుతూ బర్మశాల్ గుంట ఇళ్ల తొలగింపు సమస్యను మరోసారి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, ప్రభుత్వంతో మాట్లాడి లబ్ధిదారులకు టిడ్కో గృహాలు కేటాయించేలా కృషి చేస్తామని తెలిపారు.

## విదేశీ విద్యా పథకానికి ఎంపికైన విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే



**కందుకూరు ఆగస్టు 12,ప్రభాతవార్త:** కందుకూరు పట్టణం ఆది ఆంధ్ర కాల నీకి చెందిన సూరపోగు సంతోష్ కు మార్ లావణ్యల కుమార్తె డెలిషియా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా పథకానికి ఎంపికైనది.కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో మంగళవారం విద్యార్థి సూరపోగు డెలిషియా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థి డెలిషియాను అభినం దించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులు కూడా విదేశాల్లో ఉన్నత విద్య చదువుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని ప్రవేశపెట్టారని, పేదరికంతో బాగా చదువుకునే విద్యార్థులు విద్యకు దూరం కాకూడదని, బాగా చదువుకొని రాష్ట్రానికి, నియోజకవర్గానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థి డెలిషియా కు తెలిపారు.ఈ కార్యక్రమంలో చదలవాడ కొండయ్య, ఉచ్చులూరి నిరంజన్, సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు..

## ఆర్టీసీ బస్టాండ్‌లో మౌళికవసతుల కల్పన



**వింజమూరు, ఆగష్టు 12, ప్రభా తవార్త** వింజమూరులోని ఆర్టీసీ బస్టాండ్‌ను నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురే ష్‌రెడ్డి పరిశీలించారు. బస్టాం డ్‌లో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు.మరుగుదొడ్లు తా గునీటి సౌకర్యం ఆవరణలో ఉన్న ఫ్యాన్‌ల పరిస్థితిని భవన మరమ్మత్తుల గురించి తదితర అంశాలను పరిశీలించి తెలుసుకున్నారు. బస్టాండ్లో కనీస మౌళికవసతులు కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 15వ తేదీ నుండి స్త్రీ శక్తి పథకం ద్వారా మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ పరిది.లోని ప్రయాణికులు నడిచే మార్గం ఆక్రమణకు గురైందని పరిధిలోని ప్రయాణికులు నడిచే మార్గం ఆక్రమ ణకు గురైందని వాటిని పరిశీలించామన్నారు. ఆక్రమణకు గురైన రోడ్లను ఆక్రమణ నుండి విడిపించి రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆర్టీసీకి స్థలాన్ని అందించిన దాతలను ఎల్లాల రమణారెడ్డి సోదరుడు ఎల్లాల వెంకటేశ్వరరెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, ఎల్లాల రఘురామిరెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ కదిరి వెంకట రంగారావు, గంగిశెట్టి హాజరత్తయ్య, మెంటా రమేష్, దినే ష్‌రెడ్డి, మల్లాం కొండారెడ్డి, మూల బాలకృష్ణారెడ్డి, మెడబలిమి రామచంద్ర రమణయ్య తదితరులు ఉన్నారు.

## వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీని సన్మానించిన నాయకులు



**బుచ్చి ఆగష్టు 12 ప్రభాతవార్త** మండలంలోని వవ్వేరు బ్యాంకు నూనత చైర్మన్ దొడ్ల విజయ లక్ష్మీని, హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డిని టిడిపినాయకులు,రాష్ట్ర చేనేత జౌళశాఖ డైరక్టర్ తా ళ్ళ నరసింహస్వామి, మైనార్టీ నాయకులు సుభానీ, సచివాలయం సిబ్బంది దొడ్ల విజయలక్ష్మీని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్ ఎస్ ఆర్ స్కూల్లో నులిపురుగుల మందుల పంపిణీ



**నెల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త - వైద్యం** నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలు మేరకు మంగళవారం ఆర్ ఎస్ ఆర్ స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు టీచర్స్ ఏఎన్ఎం ఆశా వర్కర్స్ మహిళా సంరక్షణ అధికారి అంగన్వాడీ కార్యకర్తలు స్కూల్లోని పిల్లలందరికీ నులిపురుగులు మందులు పంపిణీ చేసినారు

## గురుకుల పాఠశాలలో నులుపురుగుల మందు పంపిణీ



**సంగం ఆగష్టు 12 ప్రభాతవార్త సంగం** మండలంలోని గురుకుల పాఠశాలలో జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిం చారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అదనపు వైద్యాధికారి , ఆత్మకూరు డివిజన్ ప్రోగ్రాం ఆఫీ సర్ డాక్టర్ ఖాదర్‌వలి విచ్చేశారు. పాఠశాలలోని మొత్తం 596 మంది బాలికలకు అల్బెండ్‌జోల్ మాత్రం మింగిచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతు పిల్లలో వచ్చే రక్తహీనతను తగ్గించ దానికి ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు ఆల్బెండ్‌జోల్ మాత్రలు తప్పనిసరిగా మింగంచ వలెనని తెలి యజేశారు. అదే విధంగా చేతుల పరిశుభ్రత యొక్క ఆవశ్యకత గురించి ఆరోగ్య విద్య ద్వారా తెలియ జేయడం జరిగింది.వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గూర్చి క్షుణంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ బి.శ్రీనివాసులు, డాక్టర్. డి అశోక్ ,కాలేజి ప్రిన్సిఫల్ ఆరోగ్య విస్తరణ అధికారి మల్లెం కొండయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు వైద్య సిబ్బంది ఆశా వాలంటరీస్ మరియు ఫీర్ ఎడ్యుకేటర్స్ పాల్గొన్నారు.

## జెడ్పీలో 17 మందికి పదోన్నతలు, 2 కారుణ్య నియామకాలు





**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 12, ప్రభా తవార్త** జిల్లా ప్రజాపరిషత్ యాజ మా న్య పరిధిలో మంగళవారం 17 మం దికి పదోన్నతులు,2 కారుణ్య నియా మకపు ఉత్తర్వులు అందించిన జిల్లా ప్ర జా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణ మ్మ ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరి షత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మ మా ట్లాడుతూ జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో సీనియర్ సహాయకులుగా ఒకరికి, జూనియర్ సహాయకులుగా 16 మంది ఉద్యోగులకు పదోన్నతులు, 2 కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకా ర్యనిర్వహణాధాకారి జె.మోహన్‌రావు కలిసి అందచేశారు. ఈ సందర్భంగా ఆనం అరుణమ్మ మాట్లాడు తూ, సెప్టెంబరు, 2021 నుండి ఇప్పటి వరకు 137 మంది ఉద్యోగులకు వివిధ హోదాలలో పదోన్నతు లు కల్పించామని అదే విధంగా 83 మందికి కారుణ్య నియామకపు ఉత్తర్వలు అందించామని తెలియ జేశారు. ఈ నెలాఖరు లోపు షుమారు 25 మందికి రికార్డు అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించుటకు తగు చర్యలు తీసుకొనబడుతున్నట్లు తెలిపారు. పదోన్నతులు పొందిన ఉద్యోగులుకి కేటాయించిన స్థానాలలో శ్రద్ధగా, బాధ్యతగా పనిచేసి ప్రజలకు మేలు చేకూరేలా విధులు నిర్వహించాలని, పంచాయితి రాజా వ్యవ స్థకు ముఖ్యంగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంకు మంచి పేరు తీసుకొని రావలని కోరారు. జిల్లా ప్రజా పరి షత్ పరిధిలో ఎప్పటికప్పుడు పదోన్నతులు, కారుణ్య నియామకాలు త్వరితగతిన కల్పిస్తున్నట్లు తెలి యజే శారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మతో పాటు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధాకారి జె. మోహన్ రావు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయపు పరిపాల నాధి కారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## జెసి కార్తీక్‌ని కలిసిన కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 12, ప్రభాతవార్త** ప్రభుత్వ బదిలీల్లో భాగంగా నూతనంగా కందుకూరు సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న హిమవంశి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ ను కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి ,అభినందనలు తెలియజేశారు.

# క్యాన్సర్ బాధితులకు బాసటగా అపోలో హాస్పిటల్

- 24 గంటలు పని చేసే కాల్ సెంటర్ ఏర్పాటు
- క్యాన్సర్ వ్యాధి నివారణకు విశేషంగా కృషి చేస్తున్న అపోలో హాస్పిటల్స్ సంస్థ
- సామాజిక బాధ్యతగా దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాల నిర్వహణ
- దేశంలో తొలి సారిగా క్యాన్సర్ కేర్ హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు
- నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో ప్రారంభించిన డాక్టర్ శ్రీరామ్ సతీష్



**నెల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త - వైద్యం** భా రతదేశంలో క్యాన్సర్ వ్యాధి నిర్మూలనకు సామాజిక బాధ్యతగా అపోలో హాస్పిటల్స్ సంస్థ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని నెల్లూరు అపోలో స్పెషా లిటీ హాస్పిటల్ డైరక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ స్పష్టం చేశారు. క్యాన్సర్ రోగులకు అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు వైద్య సహాయం కోసం దేశంలో మొట్టమొదటి సారిగా అపోలో హాస్పిటల్స్ సంస్థ క్యాన్సర్ కేర్ హెల్ప్‌లైన్ సెంట ర్‌ను ఏర్పాటు చేసిందన్నారు. నెల్లూరు అపోలో స్పె షాలిటీ హాస్పిటల్‌లో బుధవారం క్యాన్సర్ కేర్ హె ల్ప్‌లైన్ సెంటర్‌ను సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జీవీవీ ప్రసాద్, అంకాలజీ ఫిజిషియన్ డాక్టర్ హరి త, నెల్లూరు అపోలో హాస్పిటల్ యూనిట్ హెడ్ బాల రాజుతో కలిసి డాక్టర్ శ్రీరామ్ సతీష్ ప్రారం భించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ శ్రీరామ్ సతీష్‌తో పాటు అం కాలజీ వైద్య బృందం మాట్లాడారు. క్యాన్సర్ రోగు లకు ఆరోగ్య పరంగా అత్యవసర పరిస్థితి ఎదు రైనప్పుడు వారికి బాసటగా నిలిచేందుకు అపోలో సంస్థ క్యాన్సర్ కేర్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను ప్రారం భించడం జరిగిందని పేర్కొన్నారు. క్యాన్సర్ రోగు లకు వైద్య పరంగా అత్యవసర పరిస్థితి ఏర్పడితే 24గంటలు పని చేసే ఫోన్ నెంబరు 1800-203-1066 కు డయల్ చేసి పరిస్థితిని తెలియ జేస్తే వైద్యులు అప్పటికప్పుడు అవసరమైన వైద్య సూచనలు, సలహాలు అందజేస్తారన్నారు. క్యాన్సర్ రోగుల కోసం ఈ విధానం దేశంలో ఎక్కడా అందు బాటులో లేదని, తొలిసారిగా అపోలో హాస్పిటల్స్ సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలియ జేశారు. భారతదేశంలో 2040 నాటికి క్యాన్సర్ బాధితుల సంఖ్య 2.08 మిలియన్లకు పెరిగే అవకాశం ఉందన్న అంచనాలతో అపోలో సంస్థ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని డాక్టర్ శ్రీరామ్ సతీష్, డాక్టర్ జీవీవీ ప్రసాద్, డాక్టర్ హరిత వెల్లడించారు. నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పి టల్‌తో సహా దేశంలోని అన్నీ అపోలో హాస్పిటల్స్, అపోలో క్యాన్సర్ సెంటర్లలో ఈ హెల్ప్‌లైన్ సెంటర్ సేవలు ఇవాళ నుండి అందుబాటులో ఉంటాయన్నారు. క్యాన్సర్ వ్యాధితో బాధప డుతున్న వారు, వారి సంరక్షకులు అపోలో అంది స్తున్న ఈ ఉచిత సేవలను సద్వినియోగం చేసు కోవాలని డాక్టర్ శ్రీరామ్ సతీష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అపోలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.